త్రులగుమంత్రులును నాయకులును గాయకులుఁ
గలపరివారంబు గొలువఁ గొలువుండి గోష్ఠివిశ్వా

మ. సనునానాపృథివీంద్రచంద్రకృతసన్మానుఁడ రఘూ
వసపాదాంబుజసేవనానిరతుసత్ప్రాచీనవిద్వత్క
శనికాయాదరణీయదిట్టకవివంశప్రోద్భవుఁడ ధీరస
యను నారాయణుఁ జూచి యిట్లు పలికెఁ హాసము
దేల్చుచున్.

తే. గ్రామభూపావిశేషవర్ణనాప్ర
హారముఖ్యబహుకృతుల్ గారవమున
సందుకొంటివి మాచేత సన్మదాత్రి
తాప్రణివి దిట్టకవిరాజ యరుణతేజ. 14

ఉ. భారతయుద్ధమట్టు లతిభాసురతం గనుపట్టుచు స్వహో
వీరరసప్రధాన మగు వేడుక నింపెడు నాస్త్ర వారిదు
స్వైరప్రసంగమతిరమ్యతరం బది గద్యపద్యసం
భారయుతంబుగా నొకప్రబంధ మొనర్పు మదంకితంబుగన్.

వ. అని యనూనయింపుచుం బరిమళపరిమిళిత కర్పూరవీటీ
కనకశాటీ నిరాఘాటధాటి జనవఘోటీ పరంపరాది సత్కా
రంబులఁ బ్రియంబుఁగొలుపుటయుం గౌతూహలంబు వొ
డమి తత్ప్రారంభంబునకు మంగళోజ్జృంభణంబుగాఁ గృతి
పతివంశావతారం బభివర్ణించెద. 16

మ. సనకాదుల్ భజియింతు రెవ్వనిపదాబ్జాతంబునే పుణ్యశీ
లుని యంఘ్రిన్ జనియించి జాహ్నవి కడున్ లోకత్రయీ
లోకపావని యైనట్టి రమామనోహరుని దివ్యశ్రీపదాం

గడలికర్ల చప్పుడుల నారడిసేయు
గొప్పనగారాల కుంజరములు
నజగరప్రతిమంబు లగు కంచుపుతురునా
శములు బన్నిన నిశానమదగజము
తే. లన్నియున్నియు ననరాక చెన్నుమిగిలి
తెగలుగా గొల్వవచ్చి యెంతేని వేడ్క
మానితము లయ్యె నారాచతేని కెదుట
నంతకంతకుఁ గనుదోయి కబ్బురముగ. 156
తే. అప్జనఖ్యాతిరాముకొర్యాతిశయము
రాజభోగంబు మెఱయ నారాజపాళి
విశ్వవిఖ్యాతిఁ గాంచెను విజయరామ
రాజనామంబు తనకు సార్థతవహింప. 157
సీ. చక్కనిసన్నంపుజరబాబుగవిసెనల్
జాలఁ జొప్పడు జెజాయీలవారు
మందుఘుట్టనలవలందు బాజునయించి
చాలు దీర్చిన ఫిరంగీలదారు
ధన్నాసరీవజాతాస్త్రముసుంగుల
నోలి గన్పడు రేకలాలవారు
జానకీ త్రాస్లకృశానుకీలలఁ జేర్చి
కేల నూఁదిన తుపాకీలవారు
తే. మేర మీఱినకొలఁది సమృద్ధిలీలఁ
బూనపాట్యన్వయాబ్ధిరాకాసుధాంశు
మోలిఁ జూపట్టెఁ జూడ్కి కమూల్యమైన
నిబిడతరనిర్భరానందనియతిఁ దెలిపి. 158

దన్నాల్పమా, దుగులింగావనిభర్తృరాజమణి సంతోషిల్లఁగా
వచ్చెన్, క్కగజోత్తంసము నెక్కి చొక్కమున సుత్కం
ఠాతిరేకమ్మునన్. 162

శా. ధన్యాటోపులు మందపాటికులరత్నంబుల్ మహారాజమూ
ర్ధన్యుల్ శ్రీరఘునాథరాజబలభద్రేంద్రవరుల్ మున్ను సౌ
జన్యప్రౌఢలఁ బొఱుదెంచి శిబికాచంచద్గతుల్ గాఁ ధరా, జన్య
గ్రామణి వచ్చి రుత్సవముఁ దత్స్వాంతంబు శాంతంబుగన్.

చ. పలువది వేలకాల్బలము నాలుగువేలు తురంగమంబులున్
పలువగయేఁబదేనుఁగు లసంతమ్ముల్ స నెత్తఘ్ని కాచయం
బులు నొకవేయులొంటియ లపూర్వవిభావిభవంబుఁ దెల్పు
చుం, గొలువ ష రాసుతేనిఁ గనుగోఁ జనుదెంచె నరా జతి
త్వరన్. 164

వ. ఇట్లు మున్ను మఱసి యనన్యసామాన్యసామ్రాజ్యధురంధ
రుం డగు నారాజపుంగవుండు గంధబంధురసింధురస్కం
ధం బధివసించి పిచ్చియమ్ము [illegible] రఘునాథరాజులతోఁగూడి
తుండై సపరివారంబుగా నరుగుదెంచుచున్నవాఁడు. 165

తే. దుర్నిమిత్తంబు లొక్కకొన్ని దోఁచె నదియు
దానభావ్యర్థసూచకం బౌ నటంచు
నెఱిఁగి యెఱుఁగక వ[illegible]ంచి రెండఁ దేసు
కారణము దీర్పఁబోల దైవానికైన. 166

శా. ఆసన్నాహవిజృంభితస్ఫురణచే నారాజచంద్రుండు శై
లాసన్నోద్ధరతుంగశృంగగజలీలాకందరం బంచితో
ల్లాసప్రౌఢిమ [illegible] సింగము [illegible] యట్ల లావణ్య మింపొందఁ గ్రీ
డాసన్నాహసముజ్జ్వలద్గజము నెక్కెం డిగ్గియమ్మునన్. 167

బొబ్బిలికోటపై నడచి పోరఁగ రాదు కిరీటికైన మా
యబ్బపదంబు లాన నిజ మాడెద హైదరుజంగుసాహెబా.
మ. మదదంతావళగండశైలమరిభీమస్యందనసత్సావహం
బుదితక్షిప్రహయావళీహరిణముద్యోతత్ప్రతాపాతపా
స్పదపాదాతమృగేంద్రమవ్వెలమరాజకుమారమంథాద్రినై
ర్యదధిన్ ప్రచ్చుట వింతయే ముసలిమా నుర్వీపతిగ్రామణీ.
ఉ. నాలుగువేలకాల్బలమనారతముం దనుఁ గొల్వ నాపయిం
జాలిన మేటిమానసులు సాహసధుర్యులు పక్షనాయకుల్
కాలుసఁగాలు మెచ్చికొనఁగాఁ దగియుండు సహస్రముష్టిహీ
పాలునియొద్ద నాఘనుఁడపారపరాక్రముఁడెన్నిభంగులన్.
ఉ. కావున బక్షనాయకశిఖామణి గ్రాసన మహానుభావుఁ డా
రావుకులాగ్రగణ్యుఁడు దురాగ్రహబాహుబలప్రభూతగ
ర్వావిలమానసుం డయి దివాణమువారలఁ జరికిం గొనం
డావిభుఁ డెట్టిధన్యుఁడొ భయంపడఁడెంతటి బాన్నిఘూలకున్.
తే. సీమలోపల పితరులు చేసికొనుచు
సిస్తు వడనీఁడు పైకంబు దస్తుగాఁగ
నివ్వఁ డవ్వల నిఁక నేమి యవ్వబలుక
వారు తమజేరు దస్తులో రారు నిజము. 33
మ. అని రాజన్యునితప్పు దాట్లు కుటిలవ్యాపారసంభాషణల్
వినుచో హైదరుజంగుసాహెబు కడు న్విస్మేరచేతస్కుఁడై
నిను మున్నొందు మమందశౌర్యకలనానిస్తంద్రసైన్యావళీ
ఘనసంరంభి వటంచు నవ్వెలమ నీకన్నన్ బలాఢ్యుండొకో.
మ. అన నారాజవతంసుఁ డిట్లనును నాహాతాంక్రపాపయ్యనాఁ
జనువాఁ డొక్కఁడె చాలు మామకభుజాశౌర్యంబుఁ గో

నాఁడుగాఁ గూటిపేదనై నేఁటి కిందు
గంటి నని కుంచవిసరుచు నుంటి మింట. 71

మ. అపు డన్యోన్యజయాభిలాషలరణాహంకారహుంకారపూ
ర్వపరిస్ఫీతనిజప్రతాపకలనావైదగ్ధ్యముల్ మీఱఁ దో
రపుఁ గిన్కన్ రిపుకోటిబిట్టదుర దుర్గస్థాయులుం గోట బో
ల్కి పడంగా యవనోగ్రసైన్యముఫరంగీల్ గుప్పి రొక్కెత్తుడిన్.

మ. ఇరువాఁగుండళముల్ ఫరంగులగముల్ హేరాళమై పర్వ ని
ట్లురువేగంబున నేయుగుండ్లగిరి నొండొంటి న్వడిందాకి ని
ష్ఠురనిర్ఘోషముతోడ మిన్నొరయుచున్ క్షోణీస్థలిన్ వ్రాలి క్ర
చ్చుఱ పాతాళతలంబు ముట్టసరిగెన్ సంగ్రామరంగంబునన్.

మ. గజముల్ ఘోటకముల్ బడల్పడిచనంగా వారువస్త్రం బొగిన్
రజమై కుప్పలు గూడి రాలి పడ సంరంభంబుచే వీరలున్
భుజగర్వం బనివార్యమై పొదలఁగాఁ బోరాడి రప్పున్నెరా
ధ్వజినుల్ మ్లేచ్ఛభటుల్ పరస్పరజయాధ్యాసీనభావంబునన్.

శా. ఈలామండసముల్ జటేల్పడ ఒజాయీ లేకలాలున్ ఫిరం
గీలున్ రువ్వినగుండ్లు పెన్బొగలు నింగిం గ్రమ్ము నిమ్మై తమో
జాలంబుల్ సమరాంగణంబు మెఱసెం జాలంగ పీనుంగు పెం
టైలూనాకృతిఁగాంచె బొబ్బిలిగడీయాలంబు పోలింపుచున్.

మ. పరుషాంభోధరమండలం బురువడిం బ్రస్ఫీతగర్జాసము,త్క
రమై క్రాలు మహాశనిప్రతతి నాఁ గారామసింగీల ఘో,రర
వం బొల్కెడు వేడిగుండ్లురల హోరాహోరిగాఁ బోరిరి, ట్లి
రువాగుం దొర లంత భీతికరమై యేపారె నాలం బొగిన్.

చ. బలముల నెచ్చరింపుచుఁ దుపాకులమూఁకలు డంధమాలు
ని,ట్టలముగ మోరిజా ల్బురుజు డాయఁ గిలార్పుచు లాడు

ఖానుఁ డుజ్జ్వలతరకోపవహ్నికణ సంజ్వలితేక్షణుఁ డై
కడంగికో, ల్తల నడపించె సైన్యముల దర్పవిజృంభణ ముప్ప
తిల్లఁగన్. 77

శా. శాతాసీప్రభ లాఁకసం బలముగాఁ జండ్రాల్మహమ్మాదుసం
జాతక్రోధరసప్రసారితజిగీషాభీషణౌద్ధత్యవా,చాతంత్రింబు
వెలార్పుచుం గడువడిన్ సన్నద్ధుఁడై తూఁగి సం,ఖ్యాతీతం
బగు సేనతో నడచె హుంకారింపుచున్ లగ్గకున్. 78

మ. పృతనామండలికుండలీకృతధనుర్బృందంబుతో సందడిం
చి తుపాకుల్పయినుండి రా ఫలకముల్ శీర్షంబులం జేర్చి యా
తతహేతి ప్రకరంబు దుస్సికొని యుద్ఘాటింపుచు న్గోడ కు
ద్ధతిడాబాలును నొడ్డుగుంటలును నండగ్గాఁగ డాయం జనెన్.

శా. కేడెంబుం దరవారుఁ గేలఁ గొని యక్షీణప్రతాపాద్భుత
క్ష్వేడారావ మొసంగ దానును దుపాకిం ద్రిప్పుచుం దేవస
మ్రాడావాసపురంబుపైఁ దొడరు వృత్రప్రక్రియం గ్రుద్ధుఁడై
లాడూఖాను కుమంద మేత్తైజ గడీ లగ్గల్ గొన న్రావడిన్.

చ. బురుజులమీఁద నుండి పరిఫుల్లసరోరుహగర్భనిర్గళ
ద్గురుతరచంచరీకములకోపునఁ బెద్దతుపాకిగుండ్లు ని
ష్ఠురగతిచిత్తవాన తెరసోకిన చాడ్పున ఆలఁగోత్తలర్
విరిగిరి బెగ్గడిల్లి పురి విచ్చిరి నొచ్చిరి మ్లేచ్ఛు లయ్యెడన్.

చ. మునుమునఁ దారసిల్లి తనమొగ్గరపుం బలుమానుసు ల్గదుర్
వెనుకకు నోలమానఁ గొని వీఁగినఁ గ్రమ్మఱఁ గూడఁగట్టి మీ
ఘనతరదుర్గసాధననికామపటుత్వముఁ జూపుఁ డంచు నె
ట్టనఁ బురికొల్పి యిట్లలవడన్ నడపించెను లాడుగోడకున్.

బులును విశకలితమతంగజంబులును విపాటితఘోటకంబు
లును విభీతపాదాతంబులును విస్ఫుటితపటహాజాలంబులు
నుం గలిగి యత్త్రోలిగల నంబరాసులు గతాసులై పడినం
దిక్కరి గభీరనీరకాసారంబు గండ్లువడిన వడువునం బటా
పంచలై చాంచల్యంబు నొంది పుళిందులఘోఁజు భగా
యించి చనుటయు. 126

మ. కృశమై మేనులు డుస్సి పాఱెడు ఫిరంగీగుండ్లచే డస్సి ఘోఁ
జుశిక స్త్రయ్యో ఫరాసులెల్లను బరాసుత్వంబునం బొంది ర
శ్వశతాంగేభభటాలి వ్రాలె ననుచుం జారుల్నివేదింప ఖా
నుశహా యుక్కురిఁ జెందె లేఁత మొగము న్మూర్చ్ఛనము
చ్ఛ్రియమున్. 127

ఉ. మానసుయోధనుం డయిన మన్నెకుమారుని వీరయోధు లు
చ్ఛానశతఘ్నికల్బరపుబోడిమిరీతి పులాములాసుల
స్సేనులసీనులై కలన జిందఱవందఱ లైనవార్త యా
ఖానునిమానసంబునకు గాఢవిషాదము నించె నయ్యెడన్.

మ. షుకురుల్లాహసనల్లిఖాన్మఖతురుష్కఖ్లానునిం డాసి మ
న్నెకుమారాగ్రణికోట చేకురమికి న్నీవింత చింతింప నే
టికి లాడూప్రభృతుల్యమావసథవాటిం జేరుమాత్రానఁ దా
వకశౌర్యం బరివోయెనే యకట యీవంత ల్క్షతి న్మానుమీ.

చ. అరిజయశౌర్యధుర్యమహిమాతిశయాన్వితు లయినవారి మ
మ్మరయుము సీరిపుప్రతతి యంతయు నుచ్చి చనంగఁ గోట
చే,కురు పనిఁ బూని దూగెదము కోలు మసంగెద మోట
లేక మా,బిరుదుమగంటముల్కలను పెంపు గ్రహింపు మ
టంచుఁ దెల్పినన్. 130

క. అని నిష్ఠురోక్తు లాడుచు
ననిలో మఱికోటలోన నరయుచుఁ దత్త
జ్జనవిసరమరణదీక్షా
జనితాశ్చర్యంబు మదివిషాదముఁ గొలుపన్. 238

తే. యుద్ధరంగంబునం బడియున్న వీరు
జీవశేషుని వెంగళరావు నరసి
చాల మన్నించెఁ దనకృపాచ్ఛాదనమున
నతని యగ్రజతనయ సంయుతముగాఁగ. 239

శా. మూసాబూసి కృపాప్రసాదమున కామోదించి యా వెంగళ
క్ష్మాసంక్రందనుఁ డన్న లేకొమరుతో శారీరశస్త్రవ్రణా
యాసంబుం బెడబాసి సర్వధరణీశాభ్యర్చితఖ్యాతిచే
భాసిల్లెం దనమేల్సహింపనిరిపుప్రాణాలిజాలిం బడన్. 240

తే. విజయరామరాజు వెంగళరావుతో
ననియె నీదు బంధుహితజనంబు
చనిన పిదప నీవు సంత్యక్తనుండవై
చనక బ్రతికి తేల యనెడు సంత. 241

క. నీవిభవమెల్లఁ గనుఁగొన
జీవించినవార మిట్టిచేష్టకు నీకుం
గావలయు పనులు దైవము
గావించు నటంచుఁ బలికెఁ గసలి యతండున్. 242

శా. ఆ రాజన్యుని రాకపోకడల తూర్యస్వాన మాలించి దు
ర్వారక్రూరతరాఘపుంజ మితఁ డౌరా యంచు నీనేలపైఁ
బారేచీమలు మింటిత్రోవ నరిగేపత్తుల్మోద ల్గాగ సం
సారు ల్దూరనివారు వానవెలిగాఁ జన్వారు లే రుర్వినిన్.

క. విరియాలగోత్రవారా
కరరాకాకైరవాప్తకారుణ్యరస
స్ఫురణాభరణాధరణీ
భరణక్షమదోఃప్రసరణపండితశరణా.

మాలినీ. వనధినిభగభీరా వైరివన్యాకుఠారా
తనురుచిజితమారా ధర్మమార్గప్రచారా
జనవినుతవిహారా సత్యవాచోవిచారా
కనకశిఖరిధీరా కాంతమాంబాకుమారా.

గద్యము. ఇది శ్రీమత్కాశ్యపగోత్ర దిట్టకవివంశ పవి
నామాత్య పౌత్ర పాపరాజకవిపుత్ర శ్రీరామచంద్ర
ణారవింద ధ్యాన పరాయణ నారాయణాభిధానప్ర
మణిప్రణీతం బైన రంగారాయకదనరంగచరిత్రం
మహాప్రబంధంబునందు సర్వంబును తృతీయాశ్వాస

---

చెన్నపురి: వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారి
ఆదిసరస్వతీనిలయముద్రాక్షరశాలయందు
ముద్రితము— 18-9-191'.